అంత నామువ్వురు కలసి తొలకరి మెరుపువలె యిరిగిపడుచున్న కొరివి వెలుగులో వారుమువ్వురు ఒకపాకలో ప్రవేశించి ఒకపురుషునిబయటకు ఎత్తుకొని వచ్చిరి. అతడు కొనయూపిరి కల్గియుండెను. వెంటనే అతనిని యిరుపురికి అప్పజెప్పి వారాతని ఆసుపత్రికి గొనిపోయిరి. అంతనాముగ్వురలో మొదటియువకుడు మరల ఆమంటను సమీపించెను. వెనుక ఇరువురు వెనకకురండి! రండి; అని బొబ్బలిడుచుండిరి. కాని ఆయన మాటలు లెక్కచేయక ఒక సగము కాలిపడుచున్న పాకను సమీపించు లోనికి పోయెను. అతడు లోనికేగిన వెంటనే పాకయొక్క సగము భాగము కాలి కూలుచుండెను. కాని ఆసాహసియుడు వెనుదివియక రంగస్థల మలంకరించి శూరునిబోలె అందుండి అతడు ఒకతోపువలె నున్నదానిని బయటికి ఎత్తుకొనివచ్చెను. ఆమోపుపమియూ కాదు చనిపోయి స్త్రీయొక్క కళేబరమును ఆమె అగ్రిభాగమున స్మృతితప్పి పడిపోయిన బాలుడు గలడు అంత నాయువకుడు ఆబాలుని లేవనెత్తి తెలివివచ్చినటుల చేయ ఆబాలుడు చనిపోయిన తల్లిపైబడి సనపానము చేయ నుంకించుచుండ నాయువకుడు కన్నీరుపెట్టుకొనెను అతడు రాక అచ్చట ఆదృశ్యమును గాంచిన ప్రతివారును కంటనీరు పెట్టిరి. మన యువకుని కుడిభుజముపై కాలినదూలము పడుటచే నాతడు బాధను భరింపజాలడయ్యె అప్పటికి అగ్ని కొంచెము చల్లారినది. అంత మనయువకునికి తగు పరిచర్యలు ఆచుట్టునున్న వారు చేసి ఆసుపత్రికి గొనిపోయిరి. ఎవ్వరిని నామోచ్ఛరణము మకరాసునందలి ఎల్లప్రజలచే పొగడబడుచున్నదో ఎవ్వరు రంగస్త మలంకరించి వెనుదివియక శత్రువులు ప్రయోగించు బాణముల గానింబడి జయలక్ష్మిని వరించునో అవిధముగా అగ్నిప్రమాదమునుండి గెలిచిన పరోపకారియగు దేవేంద్ర అయ్యర్ ఆసుపత్రియందు మూడవదినము స్వర్గస్థుడైను అట్టిసమయమున వారిని బాగడి ప్రశంసింపని జిహ్వ మద్రాసు నగరమున నాదినములలో గానరాదయ్యె.

—కొత్తపల్లి శ్రీరాములు.

---

# కోటి విద్యలు.

ఇంటిదగ్గర నుండింకా మనిఆర్డరు రాలేదు. పదోతారీకొచ్చిందని అప్పులాళ్ళు యాతనచెయ్యటం మొదలు పెట్టారు. వారిలో ముఖ్యుడు మాయింటాయన. ఏమీతోచక easy chair లోకూర్చుని Psychologuy పుస్తకం తిరగేస్తున్నా. ఇంతట్లో ' మోహనరావుగారూ' కేకేశాడు post man వాడిని చూచేసరికి బ్రహ్మానందం పొందాను. ఒక నలభైఅయిదు రూపాయలుమనియార్డరు, ఒక కవరుత్తరం యిచ్చిపోయాడు. ఆకవరు విప్పి చదివేసరికి నామనస్సు కొంచెం కలక బారింది. దానిలోని డిటేల్సు యీక్రింద నుదహరిస్తున్నాను.

నాబహిప్రాణమా,

మీపైనే నత్యంత మోహాముతోనున్నందుకు నాయాశయములన్నియు నడుగంటచేయుట మెట్టిన్యాయము ? బెంగుళూరు వెళ్లిన

తరువాత వచ్చునకొక యుత్తర మయినను వ్రాయలేదే. నాప్రాణమెట్లు కలకటం బడుచున్నదో ఆపరమాత్మకు తప్ప యేరికెఱుక, ఒక వంక నిర్దయురాలగు సవతితల్లియూ, మరియొక వంక యీమెవలలో చిక్కుకొని నన్ను బాధించుచున్న మాతండ్రియూ. ప్రియా, నీకీఉత్తరము గురువారమునాడు మెయిలు బయలుదేరక పూర్వము అందును. మీరాదినమున బయలుదేరి యిచటికి శనివారము నాటికి రావలయును సాయంకాల మైనుగంటలకు రయిల్వేస్టేషను ప్రక్కనున్న జడ్జీగారి తోటలో బంగాళాయరుగు మీద సిద్ధముగ నుండెదను. అప్పుడు మనమిరువురమును కలసి యెచటికైనను పోవచ్చును. వచ్చుట తప్పినయెడల యీదీనురాలికి మరణమేశరణ్యము. ఇందుకు ముఖ్యకారణము, ఆదివారమురోజున నాకేశఖండనమే. ఆనాడు మొఖముతో బ్రతుకుటకన్న యీముఖముతో నాత్మహత్య చేసికొనుటయే మెఱుగు. ఎంతమాత్ర మాలసించినను స్త్రీహత్యా పాతకుడవగుదువు.

ఇట్లు నీ......

ఇందిర. ”

ఆశ్చర్య మేమిటంటే నాకావుత్తరం మంగళవారమురోజుననే అందింది. స్టాంప్‌చూస్తే అపూరిదేవుంది. నామనస్సు పరిపరివిధాల పోయింది. మొట్టమొదటి దేమిటంటే, ఎంతేయిల్లు విడిచిపెట్టి పొరుగూళ్లో చదువుకుంటున్నా, యింటిదగ్గరవాళ్ళని మరిచిపోయినట్టుగా అపమార్గాలేం తొక్కక పోవటమే, పైగా ఇందిర అనే అమ్మాయిని నేనెప్పుడూ చూడలేదు, ఆపేరు కూడా వినలేదు. బహుశా నాపేరుగల వాడితోటిదివరకు యీవూళ్లోనే కొంతగ్రంథం జరిగిన ఖాదట వాడు బెంగుళూరు పోయుండాలి అని నేను తేల్చుకున్నాను.

నామనస్సులో descussions బయల్దేరాయి ఆఅమ్మాయి చేసేది న్యాయమా, అన్యాయమా,అని ఏదయినప్పటికి శనివారం సాయంకాలము, యీవుత్తరం ఆధారం చేసుకుని ఆఅమ్మాయిని కలుసుకుందా మనుకున్నాను. శుక్రవారం రాత్రి ఆఅమ్మాయినిగూర్చి ధ్యానించుకుంటూ పడుకున్నాను. అపడుచు పెళ్ళాం మాటవిని యీముసలిమొగుడు తనకూతుని యేముసలి తొక్కకో కట్టిపెట్టి నట్టున్నాడు. వాడు తిన్నగాయమ లోకానికి టికెట్టు కొనుక్కునట్టున్నాడుఅని పించింది. ఆకారణం అయితే ఇందిరచేసే పని తప్పులేదను కున్నాను. ఇట్టిస్థితిలో ఆఅమ్మాయిఆత్మ హత్యచేసికొనటం నిజం అనుకున్నాను. అందుచేత మెల్లిగా ఇందిరని యీగ్రామంలోంచి బెంగుళూరు పంపిస్తే కొంతవరకు పుణ్యాత్ముడినవుతా ననుకున్నాను. ఎందుచేత నంటే వెయ్యి అబద్ధాలాడి ఒకకొంప నిలబెట్ట మన్నాడుకనక.

శనివారం సాయంకాలం జేబులో ఒక 15 రూపాయలు వేసుకుని తోటలోనికి వెళ్ళాను. కష్టాలతో నిండిన ముఖంతోటి, జాలిగొల్పే రూపులతోటి, ఒకమ్మాయి అక్కడ అరుగుమీద తిరుగుతోంది. ఆమెకి కొంచెందూరంలో Dayalbagh leather suit c ఒకటుంది. ఆఅమ్మాయి నన్నుచూడగానే కొంచెం కలవర పడ్డట్టు కనపడింది—తన్నిపట్టి తీసుకు రావటానికని వాళ్ళనాన్న పంపించా డేమో అన్నట్టు.

“ ఏమండి ఇందిరఅంటే మీరేనా” అన్నా.

“ అ...కా...అదంతా మీకెందుకు” అంది లోటుపాటుపడుతూ.

“ అదికాదు మీకు నేనుసహాయం చెయ్యటానికొచ్చా ”

“ నాకు మీసహాయ మవసరంలేదు. నాకు తెలును మీసంగతి. మిమ్మల్ని మాసవితల్లి

పంపింది లెండి. ఎన్నివిధాలు ప్రయత్నించినా మీకన్నం, పారదు ”

“ అదికాదండి నేను మీకు నిజంగా సహాయంచెయ్యటాని కొచ్చాను.”

“ నాకీ ప్రపంచంలో సహాయంచేసే వారొక్క రేపున్నాడు. ఇతరుల సహాయం నాకవసరం లేదు ”

“ ఆసహాయం చేసే ఒక్కర్నిగురించే నేను మాట్లాడటాని కొచ్చాను.”

“ ఏం నామోహానుడు నింపాదిగానున్నాడా మిమ్మల్ని పంపిచాడా యేమిటి నన్నుతీసుకురమ్మని. అయితే పదండి. ఇంకొక యిరవై నిమిషాలుకంటె యెక్కువ టైములేదు. నేను సిద్ధంగానే ఉన్నాను. అదుగో సూటుకేసు ” అమాటల్లో భయము, ఆనందం, ఆశ్చర్యం, మొదలైనవి యిమిడిపున్నాయి.

“ నాకూ మోహానుడికి యెట్టిసంబంధంలేదు. నాపేరుకూడా మోహన రావే. నాకందిందా పుత్తరం.

“ అయితే మీాదికూడా బెంగుళూరేనా యేమిటీ.”

“ కాదు. యీాపూళ్ళో IV year చదువుకుంటున్నాను.” అని ఆవుత్తరం ఆవిడచేతికిచ్చాను. Addres చూచి వణకటం ప్రారంభించింది. కళ్ళమట నీళ్ళొచ్చాయి. ఒక పావుగంట వరకు యిద్దరంకూడా మాట్లాడ లేదు.

“ యింతకీ తగిలిన వేలికే తగుల్తుందండి దెబ్బ. నాఖర్మాని కెవను కర్తలు. నామోహానుడింకా యీాపూళ్ళోనే ఉన్నాడన్నదృష్టితోటి అలా యేడిశాను. ఎంతైనా అడదేనండి. ఇదిన్యాయం కృతాపరాధం. తిన్నగా యెడ్రెసు మరొకమాటు చూస్తే నేను హాయిగా యీాపాటికి రైల్కు దారి పట్టేదును కదా ” అని దీర్ఘాలు తియ్యటం మొదిలెట్టింది.

“ ఎందుకండీ అలావిచారిస్తారు ”

“ ఏడుపు కాకే ముందండి. ఇహాబ్రతికుంటే తెల్లవారేసరికి నాజుట్టు తీయించి సైనుపం ఒకట్టారు. ఆపాడు మొహంతో యింట్లో చివాట్లు, తింటూ చాకిరీలు చెయ్యాలి ”

“ ఇంతమాత్రాని కేడుపెందుకు. తిన్నగా పోయి మెయిలెక్కకూడదూ.”

“ అయ్యో మీారు ధర్మాత్ములు, నిజమైన ప్రేమ తత్వం తెలిసినవారు కనకలా గంటున్నారు. ఈసంగతే కవక నూతండ్రికి కాని,సుఖాలనుభ విస్తూన్న మాసవతితల్లికిగాని తెలుస్తే యీాబాధ లేకపోవును”

“ ఏమిటా యిప్పుడు మీాకొచ్చిన లోటేమిటి”

“ అంతా లోటేనండి. చిన్నతనంలో తల్లిపోవటం గొప్పలోటు. దానితోటి తండ్రి పింతండ్రితోటి సమాన మవుతాడు. మాసవతితల్లి పోరు వల్ల నన్నా మునలితొక్కుకు కట్టారు. అతను చనిపోయాడు. మామేనత్తకొడుకు మోహానుడు మాయింట్లోనే ఉండేవాడు. మాకిద్దరికీ ప్రేమభివృద్ధి చెందింది. నామీాద కసికొద్దీ నా మోహానుడికు వ్యాసన చెప్పింది. మాసవతితల్లి ఇంకాతీరక రేపుకే శఖండన ముహూర్తం పెట్టించింది. నేను ముఖం రుద్దుకోవటానికి సబ్బుకావాలంటే మాతండ్రి నడిగాలి. అతను మాసవతితల్లి నడగాలి. ఆవిడ దయుంటే యిస్తుంది, లేకపోతే వెధవముండకి సబ్బెందుకు ? అని సాధిస్తుంది. ఇలాటి స్థితిలో యీానిర్భాగ్యురాలు బెంగుళూరుకూడా వెళ్ళగలదాఅండి ”

“ మీాకు డబ్బువిషయంలో యెట్టి [illegible]వుండదు. ఈడబ్బుతీసుకుని మీారు మెయిలుమీాద

బెంగుళూరు పోండి. అక్కడినించి నాకు మనియార్డరు చెయ్యండి." అని నాదగ్గరున్న పదిహేను రూపాయలు యివ్వబోయాను. "మీకెందుకు లెండి. అంతశ్రీమా. ఈదీనురాల్ని గురించి జాలి పడేవారు మీరొక్కరైనా ఉన్నారని తల్చుకుంటూ ప్రాణాలు విడుస్తాను. ఇంకొక పావు గంటలో రైలొస్తాంది. అదేనాకు శరణం. మీ రెప్పుడేనా నామోహనుడు కనిపిస్తే నాతుదినమస్కారం చెప్పండి" అని గుటకలు మింగుతూంది ఆస్థితి చూచేసరికి నాకుకూడా కళ్ళవుట నీళ్లొచ్చినంత పనయింది. నిష్కల్మషప్రేమ తత్వంకాబోలను కున్నాను.

"ఖరవాలేదు పుచ్చుకోండి" అని బలవంతపెట్టా.

"..........."

"పోనీమీరు నాతోరండి బెంగుళూరుకు టిక్కట్టు కొనిపిస్తాను."

"అమ్మయ్యో, నేను మీతోరావటమే ఈవూళ్ళో నేనంటే కిట్టనివాళ్ళు చాలామందున్నారు. మీతో వస్తూంటే అనుమానపడతారు. మాతండ్రికి తెలుస్తే మీమీద పగపట్టి మీకపకారం చేస్తాడు" ఈవాక్యాల్ని యిట్టి చూస్తే నేనిచ్చే సొమ్ము ఆవిడ గ్రహించేలాగు కనిపించింది.

"అయితే మీరే కొనుక్కోండి టిక్కట్టు" అని ఆవిడకి సొమ్మిచ్చాను.

"మీమే లెన్నటికి మరవను. మీకు నేను పొరపాటున శ్రమయివ్వటమే కాకుండా డబ్బు విషయంలో మీకు యిబ్బంది కలగచేశాను. క్షమించండి" అని స్టేషనువైపు అతిఆతురతగా మాటుకే సుచ్చుకు పోయింది. నేను లాడ్జికొచ్చేశాను.

మరి నాలుగురోజులకి ముక్కోటి యేకాదశొచ్చింది. ఆరాత్రి నేను మాలాడ్జిలో మేడమీద నిద్రబోతున్నాను. బాండు, భోగంమేళం మొదలైనవాటితో టౌన ఊరేగింపొచ్చింది. మాలాడ్జికింద భోగంవాళ్లు నృత్యం చేస్తున్నారు. నేనులేచి కిటికీలోంచి చూచాను. కలా నిజమాఅను కున్నాను. తలుపు తెరుచుకుని డాబామీది కొచ్చాను. నాకళ్ళను నేను నమ్మలేకపోయాను. క్రిందికిదిగి మేళం దగ్గిరకొచ్చాను. గజ్జకట్టిన యిద్దర్లోను ఒకర్తె నన్నుచూచి చిరునవ్వునవ్వి చిన్న సైటు పారేసింది. దొంగని తేలుకుట్టినట్టుగా నేనుపోయి మేడమీద పడుకున్నాను.

ఇంతకీ ఆసైటు వేసేనమ్మా రెవరు ?

పి. వి. సత్యనారాయణమూర్తిరాజు.

---

# పరివర్తన.

కించిజ్ఞులు— హృదయ దౌర్బల్యము గలవారు—అద్దానిని ఇంద్రభవనమని, సౌఖ్యాస్పదమని, ఆనందనిలయ మని తలతురు. ప్రాజ్ఞులదృష్టిలో అది కేవల మొక భూలోక నరకమందిరము. పాపకూపము. సజ్జనులా భవనమును సమీపింప వెరతురు. అదియొక సంపన్నుని విలాసభవనము.

భవన ప్రాంగణమున సోఫాపై ఆసీనుడై మిత్రమండలిచే బరివృతుండైన సంపన్నుడు. మోహిల నాతని యాజ్ఞలకై అనిమిష నేత్రముల